క్లుప్తంగా

నగరంలో ఎంపీల పర్యటన



కూరపాటి వెంకటేశ్వర్లుతో మాట్లాడుతున్న ఎంపీలు నామ, వద్దిరాజు

ఖమ్మంమయూరిసెంటర్: ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం ఖమ్మం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా నగరంలోని మమత ఆస్పత్రి రోడ్డులో నివాసం ఉంటున్న టీడీపీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు ఇంటూరి శేఖర్‌లను కలిశారు. వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మలీదు వెంకన్న, మోరంపూడి ప్రసాద నామ సేవా సమితి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నామాను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

లోక్‌సభ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించేలా అందరూ సహకరించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశంలో నామా, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. నాయకుడు శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వద్దిరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ వంద రోజుల అసమర్థ పాలన చూసి ప్రజలు బాధపడతున్నారని తెలిపారు. మేయర్ నీరజ, పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజుతో పాటు ఉప్పల వెంకటరమణ, పొన్నం వెంకటేశ్వర్లు, రోహిణి సత్యనారాయణ, ఖమర్, షౌకత్ అలీ, సుబ్బారావు, సుగుణారావు, శ్రీవిద్య, రమ, బుర్రి వెంకట్ పాల్గొన్నారు.

ఉచితంగా బోన్ మ్యారో చికిత్స అందిస్తాం



మందులు అందజేస్తున్న బాధ్యులు

ఖమ్మంవైద్యవిభాగం: తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా బోన్ మ్యారో చికిత్స చేయిస్తామని వికాస తరంగిణి బాధ్యులు పొలాస్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని సంస్థ కార్యాలయం వద్ద చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఇక నుంచి ప్రతీ సంవత్సరం ఒక చిన్నారికి బోన్ మ్యారో చికిత్స ఉచితంగా చెపిస్తామన్నారు. వైద్యులు జితేందర్, నారాయణ మూర్తి, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్, సంస్థ సభ్యులు పి.అనిత, వికాస తరంగిణి బాధ్యులు శాంతి పాల్గొన్నారు.

ఆర్వో వాటర్‌ప్లాంట్ వితరణ

ఖమ్మం సహకారనగర్: చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ ఇన్ఫో సిస్టమ్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సీఎస్ఆర్‌ఫండ్‌తో శనివారం నగరంలోని శాంతినగర్ ఉన్నత పాఠశాలలో ఆర్వో వాటర్‌ప్లాంట్ అందించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి రంగారావు, సభ్యులు దొడ్డా సీతారామయ్య, ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, షేక్ రషీద్, పాఠశాల హెచ్ఎం కృష్ణకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామి కల్యాణం

కామేపల్లి: కొమ్మినేపల్లి (పండితాపురం) గ్రామ శివారులో కంఠమహేశ్వరస్వామి–సూరమాంబ తల్లి కల్యాణం శనివారం కనుల పండువగా జరిగింది. గౌడ కులస్తులు కుటుంబ సమేతంగా బోనాలు ఎత్తుకుని స్వామికి బోనాలను సమర్పించి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గౌడ కులపెద్ద పుల్లయ్య ఆధ్వర్యాన కల్యాణం నిర్వహించారు.

స్వామి వారి కల్యాణం

ఖమ్మంగాంధీచౌక్: మాస శివరాత్రి సందర్భంగా నగరంలోని త్రీటౌన్ ట్రంక్ రోడ్‌లో ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పీటల మీద కూర్చునే దంపతులు ముందుగా ఆలయ సిబ్బంది, అర్చకులను సంప్రదించాలని తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఫ్యామిలీ స్టార్
వినోద	టిల్లు 2
సాయిరాం	గాడ్జిల్లా కింగ్ : ది న్యూ ఎంపైర్
ఆదిత్య	రజాకార్
శ్రీనివాస	భరతనాట్యం

- ఖమ్మం గాంధీచౌక్

చల్లగా.. తాగాల్సిందే..

అందరి నోటా శీతల పానియాలు

- నానాటికీ పెరుగుతున్న ఎండ, వడగాలి
- ఉపశమనం కోసం పండ్ల రసాలపై మక్కువ
- నగరంలోని ప్రధాన కూడళ్లలో జ్యూస్‌సెంటర్లు



సండే స్పెషల్

ఖమ్మంసహకారనగర్: గత వారం రోజులుగా భానుడు ఉగ్రరూపం చూపిస్తున్నాడు. ఎండ తీవ్రత నుంచి రక్షించుకునేందుకు నగర వాసులు నానా తంటాలు పడుతున్నారు. ఈ క్రమంలో ఎండలో వివిధ పనుల నిమిత్తం బయటకు వచ్చిన వారు దాహం తీర్చుకునేందుకు ఆరాటపడుతున్నారు. ఎండ వల్ల అధికంగా జ్యూస్, కొబ్బరినీళ్లు తాగేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నలుగురు మిత్రులు కలిసిన సమయంలో జ్యూస్ పాయింట్స్‌కి వెళ్లి పలు రకాల పండ్లరసాలను తాగేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

కొబ్బరి నీళ్లకు మంచి గిరాకీ

వేసవికాలంలో కొబ్బరి నీళ్లకు గిరాకీ అంతా ఇంతా కాదు. అనారోగ్యంతో ఉన్న వారి నుంచి మొదలుకుంటే ఆరోగ్యంగా ఉన్న వారు కూడా ఎండల్లో తిరిగారంటే వెంటనే చల్లని నీళ్ళు తాగాలని ఆశపడుతుంటారు. నగరంలో వేసవికాలంలో రోడ్లవెంట కుప్పలు తెప్పలుగా కొబ్బరిబొండాల వ్యాపారాలు సాగుతుంటాయి.

రకాల ఆధారంగా ధరలు

ఒక్కొక్క జ్యూస్‌ను బట్టి ధరలు ఉంటున్నాయి. ప్రారంభ ధర రూ.20 నుంచి మొదలుకుంటే సుమారు రూ.150 వరకు కూడా ధరలు ఉంటున్నాయి. ధర కంటే వినియోగదారులు వారి అభిరుచులకు అనుగుణంగా జ్యూస్‌లను తాగుతున్నారు.

నగరం పండ్ల రసాల మయం..

ఖమ్మం నగరంలోని అనేక ప్రాంతాల్లో వేసవి కాలంలో జ్యూస్ పాయింట్లు వెలుస్తున్నాయి. ఇతర వ్యాపారాలకు తోడుగా పండ్ల రసాల దుకాణాలను ఏర్పాటుచేస్తుంటారు. ఎండలు రోజురోజుకు ముదురుతున్న క్రమంలో నగరంలో జ్యూస్‌లు తాగేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. సుదూర ప్రాంతానికి చెందిన వారు వివిధ పనుల నిమిత్తం నగరానికి వచ్చిన సమయంలో అధిక శాతం మంది ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు చల్లని పానీయాలు సేవించేందుకు ఇష్టపడుతుంటారు. దుకాణాలు అనేకం ఉంటున్న క్రమంలో వినియోగదారులను ఆకట్టుకునేందుకు సుమారు 30రకాల జ్యూస్‌లను అందిస్తున్నట్లు దుకాణదారులు చెబుతున్నారు.





నగరంలోని జ్యూస్ సెంటర్ వద్ద జనం

వ్యాపారం ఫర్వాలేదు



ఎండలు మండుతుండటంతో వ్యాపారం ఫర్వాలేదు. ముున్ముందు ఎండలు తీవ్రత పెరిగితే మాకు కొంత లాభం వచ్చే అవకాశముంది. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు జ్యూస్‌లు తయారుచేస్తున్నాం. సుమారు 20 ఏళ్లుగా ఈ వ్యాపారంలో ఉన్నాం.

– ఎస్‌కె.నలీం, జ్యూస్‌పాయింట్ నిర్వాహకుడు, ఖమ్మం

ఎండ తట్టుకోలేకే..



ఎండ తట్టుకోలేక పండ్ల రసాలు తాగాల్సి వస్తోంది. అయితే, జ్యూస్ ధరలు అధికంగా ఉన్నాయి. ఒక్కోసారి పండ్ల ధర తగ్గినా వ్యాపారులు జ్యూస్ తగ్గించట్లేదు. పండ్ల ధరకు తగినట్లు జ్యూస్‌కు తీసుకుంటే అందరికీ అందుబాటులో ఉంటుంది.

– ఎం.నాగేశ్వరరావు, ఖమ్మం

పోరాట ఫలితంగానే వేతనాలు విడుదల

నేలకొండపల్లి: ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే ప్రభుత్వ హాస్పిటల్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లకు వేతనాలు విడుదల చేసినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తెలిపారు. వేతనాలు విడుదలకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వర్కర్స్ పక్షాన సంఘం నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం ఇప్పటికైనా ప్రతీ నెలా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి: కొత్తలింగాల సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్తలింగాల, పాతలింగాల గ్రామాలకు ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని 33/11 కేవీ రామాలయం సబ్‌స్టేషన్ ఫీడర్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ 33 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఖమ్మం టౌన్ – 2 ఏఈడీ రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో చింతకాని మండలం నాగులవంచ, పందిళ్లపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

కార్యకర్తల కృషితోనే అతిపెద్ద పార్టీగా..



ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ రూపుదిద్దుకోవడంలో కార్యకర్తల కృషి ఎనలేనిదని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకలు శనివారం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ... దేశం అంతటా మోదీకి ప్రజలు నుంచి అపూర్వ మద్దతు లభిస్తుందన్నారు. ఈ మేరకు బీజేపీ సీనియర్ కార్యకర్తలు నాటి జనసంఘ్ నాయకులు దామోర సత్యం, గెంటెల విద్యాసాగర్, దిద్దుకూరి వెంకటేశ్వరావు, హర్కార శ్రీరామ్, కనమర్లపుడి ఉపేందర్ ,సంబంగి భాగ్యలక్ష్మిలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, జ్వాలా నర్సింహరావు, అల్లిక అంజయ్య, శ్యామ్ రాథోడ్, మోహన్‌రాథోడ్, సరస్వతి, మార్తి వీరభద్ర ప్రసాద్, వెంకటనారాయణ యాదవ్, భద్రం, వెంకట్, శ్రీనివాస్, రమణ, శ్యామ్ సుందర్, సాయిరామ్, శివ, రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి: బీజేపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలోని మద్దులపల్లి గ్రామంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీనుయాదవ్ పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. నాయకులు సైదులు, నాగేశ్వరరావు, శ్రీను, వీరబాబు, కల్యాణ్, నాగ, నరసింహారావు ఉన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: అదేవిధంగా నగరంలోని 26వ డివజన్‌లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ జెండా ఆవిష్కరించారు. మారుతిశేష, ఫణికుమార్ శర్మ, బండారు శ్రీనివాసరావు, హసీనా, కోరుకొండి విజయ, ములుగు నరసింహారావు, నరసింహాచార్యులు, మారుతి విశాలి పాల్గొన్నారు.

వైద్య శిబిరాల నిర్వహణా ఉద్యమమే..

ఖమ్మంమయూరిసెంటర్: ఏడేళ్లుగా ప్రతీనెలా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఉపయోగపడేలా అందుబాటులో ఉన్నాయని, ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలులాంటివని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంచికంటి భవన్‌లో సీపీఎం ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు హర్ష తేజ ఆధ్వర్యంలో వందమందికి ఉచితంగా ఏకో టెస్ట్ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, డాక్టర్లు ఈవై.లావణ్య, సి.భారవి, కొల్లి అనుదీప్, రావిళ్లరంజిత్, పి.సుబ్బారావు, జెట్ల రంగారావు, విజయ్, నాయకులు వై.శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, శివనారాయణ, నర్రా రమేష్, రామారావు, పి.వాసు, అఫ్జల్, గుమ్మడి బిక్షం, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు .



మందులు పంపిణీ చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ నాయకుల దీక్ష


రఘునాథపాలెం: సాగుకు నీరు అందించి పంటలను కాపాడాలని, తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మండలంలోని మంచుకొండ వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన దీక్షను చేపట్టారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అజ్మీరా వీరునాయక్, నాయకులు భూక్యా లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ రాణి, శంకర్, కుర్రా భాస్కర్ రావు, కాపా భూ చక్రం, పెంట్యా, ధరావత్ మోహన్, మంద విజయ్, లక్ష్మా, బానోత్ రవి, చందర్, హుస్సేన్, అంగోత్ బాబు, లాలు, భిక్షం, రాములు, లక్ పతి, జాటోత్ సూర్యా, చిరంజీవి, పాషా, రామకృష్ణ, వీరభద్రం, గురుమూర్తి, హనుమత్ రావు, నాగేశ్వర రావు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి: ఇల్లెందులో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ ఆధ్వర్యాన నిర్వహించిన రైతు గోస నిరసన ధర్నా కార్యక్రమానికి కామేపల్లి మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. అదే విధంగా పింజరమడుగు గ్రామానికి చెందిన ఇల్లెందు బీఎస్పీ పార్టీ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు హరిప్రియనాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, కన్నమాల రాంబాబు, ఆదూరి ప్రసాద్, కొనకంచి శంకర్,గండమాల చందు, మంచాల వెంకన్న, కల్తీ పాపారావు తదితరులు ఉన్నారు.




దీక్షలో పాల్గొన్న నాయకులు

సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



ఖమ్మంరూరల్: జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న దయాకర్ రెడ్డి



ఖమ్మంవన్‌టౌన్ : నగరంలోని 14వ డివిజన్ నుంచి..

ఖమ్మంరూరల్: కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో విడుదల కోసం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి కాంగ్రెస్ శ్రేణులు బస్సుల్లో ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నేలకొండపల్లిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఎంపీటీసీ కట్టికోల సుధాకర్, భద్రయ్య, వెంకన్న, స్వర్ణ, హనుమంతరావు, సర్విరెడ్డి, రామారావు, గోవిందరావు ఉన్నారు.

ఖమ్మంవన్‌టౌన్: జనజాతర సభకు ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్ల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

కామేపల్లి: కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ ప్రేమ్‌కుమార్ సభకు తరలివెళ్లారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

తిరుమలాయపాలెం: రంజాన్ పండుగను సయ్యద్ మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని జింకలగూడెంలో శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ మేరకు సంస్థ చైర్మన్ సయ్యద్ ఇమామ్, సయ్యద్ మండలంలోని అన్ని గ్రామాల్లో, కూసుమంచి మండలంలోని రాజుపేట గ్రామంలో సరకులు పంపిణీ చేశారు. గ్రేటర్ ఇన్ఫ్రా డైరెక్టర్ సి.హెచ్ వీరారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

11న క్రికెట్ టోర్నమెంట్

కామేపల్లి: ఈ నెల 11న పండితాపురం గ్రామంలో కామేపల్లి, కారేపల్లి, రఘునాథపాలెం, ఏన్కూర్ మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వహకులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు టోర్నమెంట్‌లో పాల్గొన్నాలని నిర్వాహకులు కోరారు.

బీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న శ్రీవాణి

కామేపల్లి: మండలంలోని తాళ్లగూడెం గ్రామానికి చెందిన చిప్పలపల్లి ముత్తయ్య మృతి చెందగా మృతుడు పీఏసీఎస్ సంఘంలో సభ్యుడు కావడంతో గ్రూప్ ఇన్సురెన్స్ కింద మంజూరైన రూ.50 వేల చెక్కును శనివారం నామిని సుధకు డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ శ్రీవాణీ అందజేశారు. సీఈఓ గాదె నాగయ్య, సూపర్‌వైజర్ ఫణికుమార్ తదితరులున్నారు.

వాకింగ్‌కు వెళ్లొచ్చేసరికి నల్లాలు చోరీ

ఖమ్మంఅర్బన్: ఖమ్మం 14వ డివిజన్ మధురానగర్‌కు చెందిన వెంకటేశ్వర్లు దంపతులు శుక్రవారం సాయంత్రం వాకింగ్‌కు వెళ్లొచ్చేసరికి ఇంట్లో ఉన్న నీటి ట్యాప్‌లను ఆగంతకులు పగలగొట్టి ఎత్తుకెళ్లారు. వాకింగ్ నుంచి వచ్చిన వెంకటేశ్వర్లు ఈ విషయాన్ని గుర్తించి సీసీ పుటేజీని పరిశీలించగా ఇద్దరు యువకులు నల్లాలను తీసుకెళ్లినట్లు తేలింది. దీంతో కార్పొరేటర్ కూరాకుల వలరాజు సహకారంతో సీసీటీవీ పుటేజీని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా, ఇద్దరు యువకులు గొల్లగూడెంలో కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిబ్బంది చేరుకునే సరికి ఓ యువకుడు పారిపోగా కాల్వొడ్డుకు చెందిన ఇంకొకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రోడ్డుప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కూసుమంచి: కూసుమంచి సమీపాన సోనియా నగర్ వద్ద శనివారం రాత్రి రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు మండలంలోని రాజుతండా వాసులు కాగా, మరొకరు సూర్యాపేట జిల్లా చందుపట్లకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్: ప్రతీ పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలని, 18 ఏళ్లు నిండిన వారు ఓటు లేకుంటే వెంటనే నమోదు చేసుకోవాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం కేఎంసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో షాపింగ్‌మాల్స్, ఆసుపత్రులు, హోటళ్ల యజమానులు, మేనేజర్లతో ఓటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యాపార సముదాయాల్లో, ఆసుపత్రుల్లో పనిచేసే కార్మికులందరికి ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు.

రాయితీపై అవగాహన కల్పించండి..

2024–25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన ఆస్తి పన్ను ఒకేసారి చెల్లిస్తే ఏప్రిల్ నెలలో ఇచ్చే 5 శాతం రాయితీపై నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులతో సమావేశమైన కమిషనర్ మాట్లాడుతూ... ఈ నెల 30 వరకు 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకొని పన్ను చెల్లించవచ్చన్నారు. రాయితీతో పన్ను చెల్లిస్తే కలిగే ప్రయోజనాలను ఆస్తి పన్ను చెల్లింపుదారులకు వివరించాలని సూచించారు. బిల్ కలెక్టర్ల వద్ద, ఆన్‌లైన్‌లో ఈ పన్నులు చెల్లించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాపారులంతా తమ దుకాణాలకు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం కేంద్రంగానే మెడికల్ కళాశాల ఉండాలి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలను రఘునాథపాలెం తరలించాలనే ఆలోచనను విరమించుకోవాలని, నగర కేంద్రంగానే కళాశాలను కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ తర్వాత విద్యా, వైద్యరంగం హబ్‌గా ఖమ్మం అవతరిసున్న తరుణంలోప్రభుత్వ వైద్య కళాశాలను తరలింపు సరికాదన్నారు. మెడికల్ కళాశాల తరలింపును విరమించుకోవాలని కోరుతూ ఈ నెల 8న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు చందూలాల్, శివ, రాకేష్, ప్రతాప్, రాజు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

తిరుమలాయపాలెం: మండుతున్న ఎండల తీవ్రతతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మండలంలోని పిండిప్రోలులో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ఎంపీఓ రాజేశ్వరి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలాజీ, పులుగుజ్జు వెంకటస్వామి, మేకల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ఖమ్మంఅర్బన్: నగరానికి చెందిన మెకానిక్ ఎస్‌కే.నాగుల్‌మీరా కిడ్నీ సంబంధిత సమస్యతో చికిత్స పొందుతుండగా టూ వీలర్ మెకానిక్ యూనియన్ బాధ్యులు శనివారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. యూనియన్ అధ్యక్షుడు వంగాల కొండలరావుతో పాటు శ్రీను, మురళి, రమేష్, నాగేశ్వరరావు, గంగరాజు, లాలయ్య, రవి, శేషు, హరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాలల వార్షికోత్సవం



శ్రీ చైతన్య పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాఘవేంద్ర, మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య తదితరులు

శ్రీ చైతన్యలో..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని రుద్రమకోట రోడ్డులో ఉన్న శ్రీచైతన్య గ్లోబల్ విస్తా పాఠశాలలో శ్రీచైతన్య పాఠశాలల 15వ వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథి మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర మాట్లాడుతూ... విజయాలను ప్రతిబింబించే వేడుకగా ఇలాంటి ఉత్సవాలు ఉపకరిస్తాయని తెలిపారు. శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీచైతన్య ఐపీఎల్ ప్రోగ్రాం విద్యార్థులు నాసా, ఆర్ఎంఒ, జేఎస్ఓ, ఐఎన్‌టీఎస్ఓ, ఏఎస్ రావు, క్యాట్ తదితర పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారన్నారు. 2024–25లో శ్రీచైతన్య గ్లోబల్ విస్తా స్కూల్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేశామని తెలిపారు. తొలుత ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా... విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఏజీఎం చేతన్ మాథుర్, ప్రిన్సిపాళ్లు టీఎల్ఎన్.శర్మ, రాజ్‌కుమార్ జోషి, ఏడుకొండలు, మురళీమోహన్, నీరజ, శ్రీదేవి, రవికుమార్‌తో పాటు రామకృష్ణారెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

వండర్ కిడ్స్‌లో..

ఖమ్మం త్రీటౌన్‌లోని వండర్ కిడ్స్ హైస్కూల్ 24వ వార్షికోత్సవాన్ని వర్తక సంఘం భవనంలో శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు మాట్లాడుతూ విద్యార్థులకు బంగారు భవిష్యత్‌ను అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్, సెక్రటరీ శశిధర్‌రెడ్డి, డైరెక్టర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తూ పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ట్రస్మా బాధ్యులు బొగ్గవరపు రామచంద్రరావు, అశోక్‌రెడ్డి, శ్రీకాంత్, సూరిబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణబిందుతో పాటు రమేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వండర్‌కిడ్స్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శశిధర్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు